అన్నలా ఆదరించి.. ఆశీర్వదించండి

సుంకె రవిశంకర్‌కు భోజనం వడ్డిస్తున్న మమత

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్
- రామడుగు మండలం వన్నారంలో ఆప్యాయంగా అన్నం పెట్టిన ఆడబిడ్డ

రామడుగు, అక్టోబర్ 21: రామడుగు మండలం వన్నారం గ్రామంలో శుక్రవారం ప్రచారానికి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్‌ను మా ఇంటికి భోజనానికి రండన్నా అని ఓ ఆడబిడ్డ కోరడంతో ఇచ్చిన మాటకు కట్టుబడి శనివారం మరోసారి గ్రామాన్ని సందర్శించారు. గ్రామానికి చెందిన జాడి మమత ఆప్యాయంగా తన ఇంటికి సుంకె రవిశంకర్‌ను ఆహ్వానించి భోజనం పెట్టింది. ఈ సందర్భంగా సుంకె రవిశంకర్ మాట్లాడుతూ, ఈ ప్రాంతం బిడ్డననీ, మీ అన్నలా ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. నియోజకవర్గ ప్రజలందరూ తనను ఐదేళ్లు కన్నకొడుకులా కాపాడుకున్నారనీ, అదే విధంగా తాను కూడా నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసినట్లు తెలిపారు. స్థానికుడిగా నియోజకవర్గ ప్రజలతో తనకు ఆత్మీయ అనుబంధాలు ఉన్నాయన్నారు. ఇది వరకు ఏ ఎమ్మెల్యే కూడా చేయని అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో చేపట్టినట్లు చెప్పారు. కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. మీ కుటుంబ సభ్యుడిగా మీ రుణం తీర్చుకునేందుకు మళ్లీ మీ ముందుకు వచ్చాననీ, కారు గుర్తుకే ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం గ్రామంలోని పలు వీధుల్లో కొత్తగా ఓటుహక్కు వచ్చిన యువతులతో రవిశంకర్ మాట్లాడారు. ఈ సందర్భంగా యువతులు మాట్లాడుతూ, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మీకే ఓటు వేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, సర్పంచ్ జాడి లక్ష్మి-రాజమౌళి, కొక్కెరకుంట విండో చైర్మన్ వొంటెల మురళీకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీలు మార్కొండ కిష్టారెడ్డి, తౌటు మురళి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఎరుకల కులబాంధవుల మద్దతు

మానకొండూర్: మండల కేంద్రంలో ఎరుకల కులస్తులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవీఆర్, జడ్పీటీసీ శేఖర్‌గౌడ్

- ఎమ్మెల్యే అభ్యర్థి రసమయి బాలకిషన్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తీర్మానం
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవీఆర్ సమక్షంలో పార్టీలో చేరిన 50 కుటుంబాలు

మానకొండూర్, అక్టోబర్ 21: ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై పలు కుల సంఘాల నాయకులు బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతున్నారు. ఈ క్రమంలో శనివారం మానకొండూర్ మండల కేంద్రానికి చెందిన 50 ఎరుకల కుటుంబాలు తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపాయి. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు సమక్షంలో 100 మంది కులబాంధవులు పార్టీలో చేరారు. వారికి జీవీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఈ సందర్భంగా ఎరుకల కులబాంధవులు తీర్మానం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు గుర్రం కిరణ్‌గౌడ్, దండబోయిన శేఖర్, ఎరుకల సంఘం నాయకులు, సభ్యులు కుర్ర వెంకటస్వామి, కుర్ర సంపత్, తిరుపతి, లోకిని సారయ్య, కుర్ర రాజమ్మ, కుర్ర నర్సమ్మ, కుతాడి మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

రసమయిని భారీ మెజార్టీతో గెలిపించాలి

మానకొండూర్ రూరల్, అక్టోబర్ 21: నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు కోరారు. మండలంలోని వన్నారం గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్‌లో సుమారు 50 మంది చేరగా, వారికి జీవీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీవీ రామకృష్ణారావు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం రైతులు, పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందన్నారు. ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. గ్రామంలోని ప్రతి కార్యకర్త వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం సైనికుల్లా పని చేయాలని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, సర్పంచ్ పొలాడి కవిత-వంశీధర్ రావు, ఎంపీటీసీ ఆకుల నర్సింగారావు, సీనియర్ నాయకుడు పొలాడి రామారావు, నాయకులు బకారపు రాములు, తాళ్లపల్లి సంపత్, గడ్డి రాజు, మద్దెల లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రసమయిపై అభిమానం

- పాట రూపొందించిన ఉపసర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్

తిమ్మాపూర్, అక్టోబర్ 21: రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్‌పై అభిమానంతో మన్నెంపల్లి ఉపసర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్ పాటను రూపొందించారు. పాటకు సంబంధించిన సీడీని శనివారం తిమ్మాపూర్‌లోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, మండలాధ్యక్షుడు రావుల రమేశ్, రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, సిరిసిల్ల జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మండల నాయకులు పాల్గొన్నారు.

సీడీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

చామనపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న గంగుల కమలాకర్ సతీమణి రజిత

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 21: మండలంలోని గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్ సతీమణి గంగుల రజిత కోరారు. కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లిలో శనివారం ఆమె మహిళలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, గంగుల కమలాకర్ కుటుంబ సభ్యులు, మహిళా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

దుర్గాదేవీ మండపంలో వినోద్‌కుమార్ ప్రత్యేక పూజలు

అమ్మవారికి పూజలు చేసిన అనంతరం భక్తులతో వినోద్ కుమార్

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 21: జిల్లా కేంద్రంలోని మంకమ్మతోటలో ప్రతిష్ఠించిన విజయ దుర్గా అమ్మవారిని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ శనివారం సాయంత్రం దర్శించుకున్నారు. అమ్మవారికి పూజలు చేశారు. సాయంత్రం పల్లకీ సేవ నిర్వహించగా మంత్రి గంగుల కమలాకర్, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు హరిశంకర్ హాజరై పూజలు చేశారు. కార్పొరేటర్ దండిగాల మహేశ్, బీఆర్ఎస్ నాయకుడు గుగ్గిళ్ల శ్రీనివాస్ ఉన్నారు.

పాటల సీడీని ఆవిష్కరిస్తున్న మంత్రి గంగుల కమలాకర్

ఉప్పొంగిన అభిమానం

- మంత్రి గంగుల కమలాకర్ చేసిన అభివృద్ధిపై పాట రూపకల్పన
- సీడీ ఆవిష్కరించిన మంత్రి

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 21: కరీంనగర్ రూరల్ మండలం ఎలబోతారం గ్రామానికి చెందిన ఓలం లక్ష్మారెడ్డి రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్ కరీంగనగర్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులపై స్వయంగా పాట రాసి పాడారు. కాగా, ఆ సీడీని శనివారం కరీంనగర్‌లోని నివాసంలో మంత్రి గంగుల కమలాకర్ ఆవిష్కరించారు. లక్ష్మారెడ్డిని మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మధు, సింగిల్ విండో చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, బీఆర్ఎస్ ఎలబోతారం గ్రామాధ్యక్షుడు బుచ్చాల కొమురయ్య, ఓలం లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సమీక్షా సమావేశం

సమావేశానికి హాజరైన పబ్లిక్ ప్రాసిక్యూటర్లు

కోర్టుచౌరస్తా, అక్టోబర్ 21: తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఆదేశాల మేరకు శనివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వింజమూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జిల్లా కోర్టులో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రతినెల మొదటి శనివారం పోలీసు అధికారులతో నిర్వహించే సమీక్షా సమావేశాల్లో క్రిమినల్ కేసుల నమోదు నుంచి దర్యాప్తు చివరి దశ వరకు వారికి పూర్తి అవగాహన కలిగించాలని, వారికి ఎలాంటి సందేహాలు, అనుమానాలున్నా తొలగించాలని సూచించారు. ఎన్నికల సమయం కాబట్టి ఎన్నికల నియమావళి, నిబంధనలు, చట్టాలపై అవగాహనతో ఉండి అధికారులకు సలహాలు, సూచనలు అందించాలన్నారు. క్రిమినల్ కేసులు విచారణకు వచ్చే ముందు ప్రాసిక్యూటర్లు వాటిపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, వాటిలో నిందితులకు శిక్ష పడేలా దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో వేములవాడ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విక్రాంత్ ఎన్నికల నియమావళి, నిబంధనలు, సంబంధిత చట్టాల గురించి వివరించారు. ఈ సమావేశంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ జంగిలి మల్లికార్జున్, స్పెషల్ పీపీ బాల త్రిపుర సుందరి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు నర్సింగరావు, తుముకి పవన్‌కుమార్, ఆరెల్లి రాములు, జూలూరి శ్రీరాములు, గౌరు రాజిరెడ్డి, గడ్డం లక్ష్మణ్, కాసారం మల్లేశం, శరత్, వేముల లక్ష్మీప్రసాద్, జ్యోతిరెడ్డి, సీనియర్ ఏపీపీ వసంత,అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పాల్గొన్నారు.